News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్

తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :176 | ఖమ్మం | మంగళవారం, ఆగస్టు 13, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad


# పెట్టుబడులే లక్ష్యం

**నూతన పారిశ్రామిక విధానం.. సెప్టెంబరు 20న!**

**పారిశ్రామిక పార్కుల అభివృద్ధిలో కొత్తగా 4పీ విధానం**

**ఇతర రాష్ట్రాల్లోని ఐదు అత్యుత్తమ పాలసీల పరిశీలన**

**ముసాయిదాపై సీఎం చంద్రబాబు సమీక్ష**



సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్రానికి పారిశ్రామిక సౌరభాన్ని తిరిగి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. పెట్టుబడుల ఆకర్షణ ధ్యేయంగా సెప్టెంబరు 20న కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటించేందుకు కసరత్తు చేస్తోంది. వైకాపా హయాంలో ప్రవేశపెట్టిన 2023-27 పారిశ్రామిక విధానం వల్ల ఆశించిన స్థాయిలో పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకురావడం సాధ్యం కాదని ప్రస్తుత ప్రభుత్వం భావిస్తోంది. పారిశ్రామికవేత్తలకు అనువైన పారిశ్రామిక విధానం ఉంటేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని.. దీనికోసం నిబంధనలను సరళీకరించాలని యోచిస్తోంది. మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన నిధుల సేకరణకు కొత్తగా 4పీ విధానం తీసుకురావాలని ఆలోచిస్తోంది. కోర్ పారిశ్రామిక విధానంతో పాటు.. కీలక రంగాలకు సంబంధించి అనుబంధ పాలసీని ప్రకటించే విషయాన్ని పరిశీలిస్తోంది. ఈ మేరకు 2024-29 ముసాయిదా పారిశ్రామిక విధానంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సోమవారం సమీక్షించారు. కొత్త పారిశ్రామిక విధానం ఎలా ఉండాలనే దానిపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 16న పారిశ్రామికవేత్తలతో సమావేశం కావాలని నిర్ణయించారు. ముసాయిదా పారిశ్రామిక విధానంపై భాగస్వామ్య పక్షాల నుంచి అభిప్రాయాలు స్వీకరించి.. అవసరమైన మార్పులతో రావాలని అధికారులకు సూచించారు. ఈ నెల 23న తుది సమీక్ష జరిపి, కొత్త పాలసీ విధివిధానాలను సీఎం ఖరారు చేసే అవకాశం ఉంది.

**వివిధ రాష్ట్రాల అత్యుత్తమ పాలసీలపై అధ్యయనం**

సమీక్షలో సీఎం మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న ఐదు ఉత్తమ పారిశ్రామిక విధానాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. 'ఆ రాష్ట్రాలు గత కొన్నేళ్లుగా స్థిరంగా పెట్టుబడులను సాధించడానికి అనుసరిస్తున్న అత్యుత్తమ నిబంధనలు ఏంటి? ఆయా రాష్ట్రాల వైపు పారిశ్రామికవేత్తలు ఆకర్షితులు కావడానికి దోహదం చేసిన అంశాలేంటి?

వివరాలు 2లో..




# ప్రజలను వేధిస్తే... టార్గెట్ చేస్తా

- నిద్రలేచింది మొదలు... పనిలో నిమగ్నమవ్వాలి
- ఏ గ్రామ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండాలి
- వ్యవసాయశాఖ ఏఈవోలకూ ఇదే వర్తిస్తుంది
- ఖచ్చితంగా వారి పరిధిలోని క్లస్టర్లోనే ఉండి పనిచేయాలి
- వచ్చే సోమవారం నాటికి ఇది అమలుకావాలి
- గ్రామ కార్యదర్శులపై ఎంపీడీవోల పర్యవేక్షణ తప్పనిసరి
- వారి పనితీరును ఎప్పటికప్పుడు రిపోర్టు చేయాలి

సీకే న్యూస్ హైదరాబాద్ : నిద్రలేచింది మొదలు... పనిలో నిమ్నగమవ్వాలి.. ఏ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ గ్రామంలోనే నివాసం ఉండి పనిచేయాలి... అప్పుడే గ్రామంలో నెలకొన్న సమస్యలు... స్థానిక స్థితిగతులపై పట్టుకలిగి ఉంటారు... పాలేరు నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న పలు పంచాయతీ కార్యదర్శులపై ఫిర్యాదుల అందాయి... మొదటి తప్పుగా మందలించి వదిలేయడం జరుగుతుంది. ఇదే పునరావృతం అయితే ఊరుకునేది లేదు... వారికి ట్రాన్స్ ఫర్ అనేది ఉండదు... శాఖాపరమైన చర్యలకు పూనుకోవాల్సి ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గ్రామ కార్యదర్శులను హెచ్చరించారు. అలాగే వ్యవసాయ శాఖ ఏఈవోలు కూడా వారు పనిచేసే క్లస్టర్ పరిధిలోనే నివాసం ఉండాలని సూచించారు. ఓ గ్రామంలో నివాసం ఉంటూ మరో గ్రామంలో లేదా వేరే మండలం నుంచి ఇంకో మండలంలోని ఏదైనా గ్రామంలో పనిచేసే వారు తక్షణమే వారు పనిచేసే గ్రామాలకు నివాసం వెళ్లాలని ఆదేశించారు. వారం రోజుల్లోగా ఇది అమలు కావాలని డీపీవోకు సూచించారు. ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో ఖరీఫ్ పంటల సాగు, పారిశుధ్యం, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నియోజకవర్గంలోని మేజర్ గ్రామ పంచాయతీలకు చెందిన కార్యదర్శుల నుంచి ఆయా గ్రామాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశ అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రతి గ్రామ పంచాయతీల్లో డైనమిక్ గా పనిచేసే కార్యదర్శులను నియమించాలన్నారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా లాంటి మేజర్ గ్రామ పంచాయతీల్లో అవసరాన్ని బట్టి మరో పంచాయతీ కార్యదర్శిని కూడా నియమించాలని సూచించారు. రాబోవు ఏడాదిలోపు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల సమస్య తీరుతుందని... అత్యవసరమైనవి తన దృష్టికి తెస్తే తక్షణమే నిర్మాణం

వివరాలు 2లో..

## తెలంగాణ కాడ మస్తు పైసలున్నయ్?.. మా వద్ద లేవ్



- కృష్ణా జలాలపై మన ఎస్ఓసీ మీద ఏపీ వింత వాదన
- నీళ్లతో సంబంధం లేని అంశాలు తెరపైకి
- తలసరి ఆదాయం, రాష్ట్రంలోని గనుల ప్రస్తావన
- తెలంగాణలో విలువైన ఖనిజాలున్నాయంటూ కామెంట్స్?
- హైదరాబాద్‌లాంటి రాజధాని తమకు లేదని వ్యాఖ్య
- కేడబ్ల్యూడీటీ - 2లో తెలంగాణ ఎస్ఓసీకి ఏపీ కౌంటర్ దాఖలు
- 555 టీఎంసీలకు ఒప్పుకునేది లేదని ప్రకటన

సీకే న్యూస్ హైదరాబాద్ :కృష్ణా జలాల పంపకాల విషయంలో ఏపీ వింత వాదనలు చేసింది. ఇరిగేషన్‌తో సంబంధం లేని అంశాలను తెరపైకి తెచ్చింది. కృష్ణా జలాల వివాదాలపై కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ - 2 (బ్రజేశ్ కుమార్ ట్రిబ్యునల్)కు తెలంగాణ సమర్పించిన స్టేట్‌మెంట్ ఆఫ్ కేస్ (ఎస్ఓసీ)పై ఏపీ తాజాగా కౌంటర్ దాఖలు చేసింది. అందులో ఇరిగేషన్‌తో ఏ మాత్రం సంబంధం లేని మైనింగ్, తలసరి ఆదాయం, సింగరేణి కాలరీస్, హైటెక్ సిటీ వంటి విషయాలను ప్రస్తావించింది. ఏపీలోని కృష్ణా డెల్టాలో సారవంతమైన భూములున్నాయని, వాటిలో వరి తప్ప వేరే ఏపీ పండవని, అందుకే నీళ్లివ్వాలని పేర్కొంది.

వివరాలు 2లో..

## రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్‌లు



సీకే న్యూస్ హైదరాబాద్ : చేనేత వస్త్రాల అమ్మకమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్ లు ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్.సవితగారు తెలిపారు. నగరంలోని మారిస్ స్టెల్లా కాలేజీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను

వివరాలు 2లో..

## వైఎస్, జగన్ వల్లే కృష్ణా జలాల్లో అన్యాయం



సీకే న్యూస్ హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కృష్ణా జలాల పరంగా నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఇప్పుడు మాజీ సీఎం జగన్‌రెడ్డి వల్లే అన్యాయం జరిగిందని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. మిగులు జలాలు కోరబోమంటూ.. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉండగా లేఖ రాసి రాయలసీమకు, కృష్ణా నీటి హక్కులకు నష్టం కలిగించారని గుర్తు చేశారు. జగన్ హయాంలో ట్రైబ్యునల్ విచారణాంశాల పరిధి పెంచకుండా గట్టిగా పోరాడలేకపోయారని, అందువల్లే తెలంగాణ మళ్లీ అన్ని అంశాలు తిరగతోడేందుకు వీలు

వివరాలు 2లో..

## కవిత కేసులో ఈడీ, సీబీఐలకు నోటీసులు



- తదుపరి విచారణ 20కి వాయిదా
- మధ్యంతర బెయిల్‌కు సుప్రీంకోర్టు విముఖత

వివరాలు 2లో..

దిల్లీ మద్యం కేసులో బెయిల్ కోసం భారాస ఎమ్మెల్సీ కవిత వేసిన పిటిషన్‌లలో ఈడీ, సీబీఐలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 20కి వాయిదా

## తెలంగాణలో హ్యుందాయ్ మెగా టెస్ట్ సెంటర్

- హైదరాబాద్‌లోని ఇంజినీరింగ్ కేంద్రం విస్తరణ
- సీఎం రేవంత్‌రెడ్డితో చర్చల అనంతరం సంస్థ ప్రతినిధుల వెల్లడి
- టెక్స్‌టైల్స్ రంగంలో పెట్టుబడులపై 'కొఫొటీ' ఆసక్తి



సీకే న్యూస్ హైదరాబాద్ : దక్షిణ కొరియా ఆటోమోటివ్ దిగ్గజం 'హ్యుందాయ్ మోటార్ కంపెనీ'.. దాని భారతీయ విభాగమైన 'హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్(హెచ్‌ఎంఐఈ)' ద్వారా తెలంగాణలో మెగా కార్ టెస్ట్ సెంటర్ స్థాపించాలని యోచిస్తోంది. ఈ సెంటర్‌లో ఆటోమోటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతో పాటు అత్యాధునిక టెస్ట్ కార్ల తయారీ సౌకర్యం (విద్యుత్ వాహనాలు సహా) ఉంటుంది. అలాగే హైదరాబాద్‌లో ఉన్న ఇంజినీరింగ్ కేంద్రం పునరుద్ధరణ, ఆధునికీకరణ,

వివరాలు 2లో..

## తుంగభద్రకు స్టాప్‌లాగ్

- నీరు పూర్తిగా వృథా కాకముందే ఏర్పాటుకు నిర్ణయం
- హొసపేటె శివారులో స్టాప్‌లాగ్ గేటును సిద్ధం చేస్తున్న కార్మికులు

వివరాలు 2లో..



# ప్రజలను వేధిస్తే... టార్గెట్ చేస్తా..

- మొదటి పేజి తరువాయి

చేపట్టేలా చూస్తానని పేర్కొన్నారు. పలువురు సిబ్బంది కాసులకు కక్కుర్తి పడి పాఠశాలలకు 200మీటర్ల లోపు కూడా మద్యం దుకాణాలకు అనుమతి ఇచ్చారని వాటి వివరాలను సేకరించి వారిపై చర్యలకు ఉపక్రమించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ప్రజలను వేధిస్తే.... టార్గెట్ చేస్తా...**

ఎవరి పని వారు చేసుకుంటూ పోతే ఎవరిని మందలించనని... కానీ ఏదైనా పనికోసం ప్రజలు ఆయా గ్రామల్లో పనిచేస్తున్న ప్రభుత్వ సిబ్బంది దగ్గరికి వచ్చినప్పుడు వారికి ఆ పనిచేయకుండా వారి దగ్గర ఏదైనా ఆశించి ఇబ్బందులకు గురిచేసినట్లు తన దృష్టికి వస్తే ఆ సిబ్బందిని కానీ ఆ అధికారిని కానీ ఖచ్చితంగా టార్గెట్ చేస్తానని హెచ్చరించారు. ఆయా గ్రామపంచాయతీ పరిధిలో వికలాంగుల, వృద్ధాప్య, వితంతు మొదలగు పెన్షన్ కు అర్హులైన వారిని గుర్తించాలని, అనర్హులకు ఒకరికి కూడా పెన్షన్ ఇవ్వొద్దని అన్నారు. అర్హులకు ఎంతమందికి ఇవ్వడానికైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని.... పొరపాటున ఒక అనర్హుడికి ఇచ్చినా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆ అనర్హుడిని ఉదాహరిస్తూ అర్హత లేని వారు ఇంకెందరో పెన్షన్ తమకూ ఇవ్వాలని ఇబ్బందులకు గురిచేస్తారన్నారు. కావున వాటి మీద దృష్టి సారించాలని కార్యదర్శులకు సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అంగన్ వాడీలు, ఆశావర్కర్లను సమన్వయం చేసుకుని పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలోనూ తన సొంత ఖర్చుతో ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తానని త్వరలోనే అవి పూర్తవుతాయని తెలిపారు. వ్యవసాయశాఖ సిబ్బందితో మాట్లాడుతూ.... రైతు రుణమాఫీ ఎంతమందికి అందింది... ఇంకెంతమందికి అందాలనే జాబితాను రూపొందించాలన్నారు. అందనివారికి ఏ రిమార్క్ కింద అందలేదో అనేది కూడా చెప్పాలన్నారు. పామాయిల్ సాగు, ఖరీఫ్ పంటలపై దృష్టిసారించాలని సూచించారు. రైతు వేదికల వద్ద రైతు సోదరులకు
అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్, జెడ్పీ సీఈవో, డీపీవో, డీఎల్ పీవో, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, ఇతర శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్‌లు

- మొదటి పేజి తరువాయి

సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఎగ్జిబిషన్ లో ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి నేతన్నలను పలుకరించారు. ఏయే రాష్ట్రాల నుంచి వచ్చి స్టాళ్లు ఏర్పాటు చేశారు.. రోజూ ఎంత మేర అమ్మకాలు అని మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. ఈ నెల ఏడో తేదీన గాంధీ బునకర్ మేళా పేరుతో చేనేత వస్త్ర ప్రదర్శనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. ఈ వస్త్ర ప్రదర్శన ఈ నెల 20 తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాల అమ్మకాల్లో దళారుల ప్రమేయం లేకుండా, నేతన్నల కు మేలు కలగజేయాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. చేనేత వస్త్రాల అమ్మకాలు మరింత పెరిగేలా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత వస్త్ర ప్రదర్శనలు(ఎగ్జిబిషన్ లు) నిర్వహించనున్నట్లు తెలిపారు. నేతన్నలకు శిక్షణ ఇచ్చి ఈ కామర్స్ లో చేనేత వస్త్రాలు విక్రయించే లా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నేతన్నలకు 365 రోజులు పని కల్పించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**మరో వారం పాటు ఎగ్జిబిషన్ పొడిగింపు**

ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తే ఆనందంగా ఉందని మంత్రి సవిత ఆనందం వ్యక్తం చేశారు. రోజుకు రూ.20 లక్ష లో మేర అమ్మకాలు జరుగుతుండడాన్ని దృష్టిలో పెట్టుకొని




మరో వారం రోజుల పాటు ఎగ్జిబిషన్ పొడిగిస్తున్నట్లు మంత్రి సవిత ప్రకటించారు.

**చీరలు కొనుగోలు చేసిన మంత్రి**

వస్త్ర ప్రదర్శనను పరిశీలించడానికి మంత్రి సవిత మూడు చీరలు కొనుగోలు చేశారు. ఆప్కో స్టాల్ దగ్గర 2 చీరలు, చీరాల స్టాల్ దగ్గర డ్రెస్ మెటీరియల్ మంత్రి కొనుగోలు చేశారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి కూడా చీరలు కొనుగోలు చేశారు.

**వస్త్ర ప్రదర్శన అద్భుతం**

వస్త్ర ప్రదర్శనకు వచ్చిన కొనుగోలు దారులతో మంత్రి సవిత ముచ్చటించారు. వస్త్ర ప్రదర్శన వల్ల మేలు కలిగిందా..అన్న మంత్రి ప్రశ్నకు కొనుగోలు దారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ప్రదర్శన వల్ల నాణ్యమైన వస్త్రాలు కొనుగోలు చేసే అవకాశం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు.

**సాంస్కృతిక ప్రదర్శన తిలకించిన మంత్రి**

కొనుగోలుదారులకు, నేతన్నలకు ఆహ్లాదం కలిగించేలా రోజూ ఆడిటోరియంలో ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో చేనేత ప్రదర్శన పరిశీలించడానికి మంత్రి సవిత సోమవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం పలువురు కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పవన్ మూర్తి, జేడీ కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడులే లక్ష్యం

- మొదటి పేజి తరువాయి

వాటిని రాష్ట్రానికి ఆపాదించడానికి ఉన్న అవకాశాలేంటి? అంతకంటే మెరుగైన పరిస్థితులు రాష్ట్రంలో ఏమైనా ఉన్నాయా అనే వాటి ఆధారంగా కొత్త పారిశ్రామిక విధానం ఉండాలి. దీనికోసం గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పారిశ్రామిక విధానాలను పరిశీలించాలి' అని అధికారులకు సూచించారు. 2014-19 మధ్య రాష్ట్రంలో పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ఇచ్చిన రాయితీలు, పెట్టుబడులను ఆకర్షించేలా మౌలిక సదుపాయాలు, సులభతర వాణిజ్యంలో దేశంలో మొదటి స్థానాన్ని సాధించిన అప్పటి పరిస్థితులు మళ్లీ తీసుకురావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఏటా సగటున 15 శాతానికి పైగా వృద్ధి రేటు లక్ష్యంగా ఉండాలని నిర్దేశించారు.

**పోర్టు ఆధారిత పారిశ్రామికాభివృద్ధి**

'రాష్ట్రంలో 10 ఓడరేవులు, 10 విమానాశ్రయాలు, మెరుగైన రోడ్డు రవాణా, లాజిస్టిక్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. వాటిని ఉపయోగించుకుని పోర్టు ఆధారిత పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఆక్వా, ఆహారశుద్ధి రంగాల్లో పెట్టుబడుల ఆకర్షణకు అవకాశం ఉంది' అని చంద్రబాబు సూచించారు. 'పరిశ్రమలకు మౌలిక సదుపాయాలను కల్పించడానికి పీపీపీ విధానంలో ప్రస్తుతం ప్రాజెక్టులు చేపడుతున్నాం. పారిశ్రామిక పార్కులను 4పి విధానంలో ఏర్పాటు చేయడానికి కొత్త పాలసీలో ప్రాధాన్యమివ్వాలి. అంటే ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పారిశ్రామిక పార్కుల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తూనే.. ప్రజలనూ భాగస్వాములను చేయాలి' అని సూచించారు.

**విలువ జోడింపు ఎలా?**

'రాష్ట్రం నుంచి ప్రస్తుతం 53 శాతం ముడిసరకులు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. వాటిని ఉపయోగించి ఇక్కడే ఉత్పత్తులకు విలువ జోడించేలా చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలి. దేశానికి వచ్చే ప్రతి పరిశ్రమ రాష్ట్రానికి వచ్చి తీరాలనే లక్ష్యంతో పనిచేయాలి. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వేగవంతంగా ఇస్తే పెట్టుబడులు తరలిరావడానికి ఆస్కారం ఉంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# తెలంగాణలో హ్యుందాయ్ మెగా టెస్ట్ సెంటర్

- మొదటి పేజి తరువాయి

విస్తరణ ద్వారా హెచ్ఎంఐఈ.. భారత్ సహా ఆసియా పసిఫిక్ ప్రాంతంలో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించనుంది. తెలంగాణకు పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ఉన్నతాధికారుల బృందం దక్షిణ కొరియాలో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సియోల్‌లో హ్యుందాయ్ మోటార్ కంపెనీ ప్రతినిధులతో సోమవారం సమావేశమయ్యారు. చర్చల అనంతరం హెచ్ఎంఐఈ ప్రతినిధులు మాట్లాడుతూ.. "భారతదేశం మాకు చాలా ముఖ్యమైన మార్కెట్. భారతీయ వినియోగదారుల కోసం బెంచ్‌మార్క్ సెట్టింగ్ ఉత్పత్తులు, సాంకేతికత అభివృద్ధికి మేము కట్టుబడి ఉన్నాం. అత్యాధునిక పరీక్షా సౌకర్యాలను అభివృద్ధి చేసేందుకు మాకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు" అని తెలిపారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "ప్రపంచ దిగ్గజ సంస్థల నుంచి తెలంగాణకు పెట్టుబడులు సాధించడంపై మా ప్రభుత్వం దృష్టి సారించింది. హ్యుందాయ్ మోటార్ కంపెనీ తన అనుబంధ సంస్థ హెచ్ఎంఐఈ ద్వారా తెలంగాణలో కార్ టెస్టింగ్ సదుపాయం నెలకొల్పేందుకు పెట్టుబడులు పెట్టాలని ప్రణాళిక రచిస్తోంది. రాష్ట్రం అనుసరిస్తున్న పారిశ్రామిక స్నేహపూర్వక విధానాలు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల ఏర్పాటు, ఆటంకాలు లేని అనుమతుల వ్యవస్థతో తెలంగాణలో వ్యాపారం చేసేందుకు హెచ్ఎంఐఈ వంటి అత్యుత్తమ సంస్థలు ముందుకువస్తున్నాయి. హెచ్ఎంఐఈ మెగా కార్ టెస్ట్ సెంటర్ సౌకర్యాలు.. ఇతర అనుబంధ సంస్థలు, సరఫరాదారులను ఆకర్షించే అవకాశం ఉంది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగానూ భారీగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుంది" అని పేర్కొన్నారు.

**భారీ జౌళి సంస్థల ప్రతినిధులతో చర్చలు..**

వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు సహా రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో టెక్స్‌టైల్స్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు దక్షిణ కొరియాకు చెందిన కొఫొటీ(కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ) ఆసక్తి కనబర్చింది. దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర బృందం పలు ప్రపంచ స్థాయి కంపెనీల అధినేతలు, వ్యాపార బృందాలతో చర్చలు జరిపింది. ఈ క్రమంలో కొఫొటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో యాంగాన్ ఛైర్మన్ కిహక్ సుంగ్, కొఫొటీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ సోయాంగ్ జూ సహా 25 భారీ జౌళి సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. టెక్స్‌టైల్ పరిశ్రమ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యాచరణ, వరంగల్ టెక్స్‌టైల్ పార్క్‌తో పాటు రాష్ట్రంలో టెక్స్‌టైల్ పరిశ్రమ అభివృద్ధికి ఉన్న సానుకూలతలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు. ఇందుకు కొరియన్ టెక్స్‌టైల్ సంస్థల ప్రతినిధులు సానుకూలత వ్యక్తం చేశారు. ఈ చర్చల్లో ప్రస్తావనకు వచ్చిన అంశాలపై మరింత పురోగతి కోసం ఒక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**త్వరలో రాష్ట్రంలో ఎల్ఎస్ బృందం పర్యటన**

దక్షిణ కొరియాలోని అతిపెద్ద పారిశ్రామిక సంస్థల్లో ఒకటైన 'ఎల్ఎస్' ప్రతినిధులు త్వరలో తెలంగాణలో పర్యటించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మంత్రి శ్రీధర్‌బాబు, అధికారులతో కూడిన బృందం సోమవారం ఎల్ఎస్ గ్రూప్ ఛైర్మన్ కూ జా యున్ నేతృత్వంలోని ఆ కంపెనీ సీనియర్ ప్రతినిధులతో సమావేశమైంది. ఈ సందర్భంగా తెలంగాణలో ఎలక్ట్రిక్ కేబుళ్లు, గ్యాస్, విద్యుత్, బ్యాటరీల ఉత్పత్తి, పెట్టుబడులపై చర్చలు జరిగాయి. రేవంత్‌రెడ్డి ఆహ్వానం మేరకు ఎల్ఎస్ బృందం త్వరలోనే తెలంగాణకు రానుంది. ఈ సంస్థ గతంలో ఎల్‌జీ గ్రూప్‌లో భాగస్వామిగా ఉండేది. ఈ భేటీ అనంతరం 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. "దక్షిణ కొరియాలో మా పర్యటన చాలా సానుకూలంగా ప్రారంభమైంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎల్ఎస్ కార్ప్ కంపెనీ ప్రతినిధులు ఆసక్తి కనబర్చారు. నా ఆహ్వానం మేరకు ఎల్ఎస్ బృందం త్వరలో రాష్ట్రాన్ని సందర్శిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ కాడ మస్తు పైసలున్నయ్?.. మా వద్ద లేవ్

- మొదటి పేజి తరువాయి

అదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో అత్యంత విలువైన ఖనిజ సంపద ఉన్నదని పేర్కొంది. "తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో బొగ్గు, సున్నపురాయి, బాక్సైట్, మైకా వంటి విలువైన ఖనిజాలున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఖనిజసంపదలో 79 శాతం ఆయా జిల్లాల నుంచే వచ్చేది. పరిశ్రమల అవసరాలు, విద్యుదుత్పత్తి కోసం సింగరేణి బొగ్గును తవ్వుతున్నది. తెలంగాణకు బయ్యారంలోని ఇనుప ఖనిజంతో లక్షల కోట్ల ఆదాయం వస్తుంది. రంగారెడ్డిలో గ్రానైట్?, మహబూబ్?నగర్?లో కింబర్లైట్?పైప్? (వజ్రాలు) వంటి నిక్షేపాలున్నాయి. అయితే, ఆ రాష్ట్రంలో పంటలు పండే భూములు తక్కువైనా.. ఇలాంటి విలువైన ఖనిజాలు మాత్రం అత్యధికంగా ఉన్నాయి. అక్కడ పరిశ్రమలూ ఎక్కువగా ఉన్నాయి. వాటితో ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నది. ప్రజలూ ఆర్థికంగా బలోపేతమవుతున్నారు" అని కౌంటర్?లో ఏపీ తెలిపింది.

**తెలంగాణ మిగులు రాష్ట్రమని కామెంట్**

విభజన సమయంలో తెలంగాణ మిగులు రాష్ట్రమని కౌంటర్?లో ఏపీ పేర్కొన్నది. ఐటీ హబ్?గా పేరున్న హైదరాబాద్? లాంటి రాజధాని తెలంగాణకు ఉన్నదని, ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని, తద్వారా యువతకు ఉపాధి లభిస్తున్నదని చెప్పింది. తమ రాష్ట్రానికి కనీసం రాజధాని కూడా లేదని, అమరావతిలో నిర్మించుకుంటున్నామని తెలిపింది. ఏపీతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం కూడా చాలా ఎక్కువని పేర్కొన్నది. నిరుడు ఏపీ తలసరి ఆదాయం 2.19 లక్షలైతే.. తెలంగాణ తలసరి ఆదాయం రూ.3.17 లక్షలుగా ఉందని తెలిపింది.

ఈ విషయంలో తెలంగాణతో ఏపీకి పోలికే లేదని చెప్పింది. అదే సమయంలో ఎ

ఇరిగేషన్?కు నీటి వనరుల వినియోగం విషయంలోనూ ఏపీతో తెలంగాణకు పోలికే ఉండరాదని స్పష్టం చేసింది. తమది వ్యవసాయాధారిత రాష్ట్రమని, ఆ దిశగా వ్యవసాయ రంగ ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందని కౌంటర్?లో ఏపీ పేర్కొనడం గమనార్హం.

# సీతారామ ప్రాజెక్ట్ కట్టిందే కేసీఆర్

- మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ క్రెడిట్ కొట్టేయాలని చూస్తోందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్ట్ ను కాంగ్రెస్ ఆరు నెలల్లోనే పూర్తి చేసిందా? అని ప్రశ్నించారు హరీశ్ రావు.. ఇతరుల ఘనతను కాంగ్రెస్ తమ ఘనతగా చెప్పుకుంటుందన్నారు. పూర్తి చేసింది బీఆర్ఎస్ అయితే..కాంగ్రెస్ రిబ్బన్ కట్ చేస్తుందని చెప్పారు.రాజకీయాలు, ఓట్ల కోసం ప్రాజెక్టులు కట్టరని చెప్పారు హరీశ్. 8 ప్యాకేజీల్లో బీఆర్ఎస్ ప్రభుత్వమే చేసింది..మరో 3 ప్యాకేజీల్లో 80 శాతం పనులు తామే పూర్తి చేశామన్నారు. మంత్రి ఉత్తమ్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. క్రెడిట్ కోసం మంత్రులు పోటీపడుతున్నారు.. కాంగ్రెస్ నేతల డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు.

# కవిత కేసులో ఈడీ, సీబీఐలకు నోటీసులు

- మొదటి పేజి తరువాయి

వేసింది. ఆలోపు మధ్యంతర ఉపశమనం ఇవ్వాలన్న కవిత తరఫు న్యాయవాదుల వినతిని తోసిపుచ్చింది. ప్రతివాదుల వాదనలు వినకుండా అది సాధ్యంకాదని జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఆప్ అగ్రనేతలకు సౌత్‌గ్రూప్ ద్వారా రూ.100 కోట్లను ముట్టజెప్పి, దిల్లీ మద్యం విధానాన్ని అనుకూలంగా రూపొందించుకొని, అనుచిత లబ్ధి పొందారన్న ఆరోపణలతో కవితపై ఈడీ కేసు పెట్టింది. మార్చి 15న హైదరాబాద్‌లో ఆమెను అరెస్ట్ చేసింది. జ్యుడిషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైల్లో ఉండగానే సీబీఐ కూడా ఏప్రిల్ 11న అరెస్ట్ చేసింది. ఈ రెండు కేసుల్లో బెయిల్ కోసం ఆమె వేసిన పిటిషన్లను మే 6న ఇక్కడి రౌజ్ అవెన్యూ కోర్టు తిరస్కరించింది. అనంతరం కవిత దిల్లీ హైకోర్టుకు వెళ్లగా... జులై 1న అక్కడా నిరాశే ఎదురైంది. దాంతో కవిత ఈనెల 7న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సోమవారం కేసు విచారణకు వచ్చినప్పుడు ఆమె తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్‌రోహత్గీ వాదనలు వినిపించారు. సీబీఐ, ఈడీలు ఛార్జిషీట్లు దాఖలు చేశాయని, ఇదే కేసులో సుప్రీంకోర్టు మనీష్ సిసోదియా, ప్రబీర్ పుర్కాయస్థా, అరవింద్ కేజ్రీవాల్‌లకు బెయిల్ ఇచ్చిన తీర్పులు ఈ కేసుకూ వర్తిస్తాయన్నారు. పిటిషనర్ మహిళ కాబట్టి పీఎంఎల్ఏ సెక్షన్-45 కింద బెయిల్ పొందడానికి అర్హతలున్నట్లు పేర్కొన్నారు. అప్పుడు జస్టిస్ గవాయి జోక్యం చేసుకుంటూ తాము ఆ విషయాలన్నీ చూశామని చెబుతూ "మీరు చదువుకున్న వాళ్లు, రాజకీయ నాయకులు" అని గుర్తుచేశారు. అందుకు రోహత్గీ స్పందిస్తూ "ఒకవేళ నిందితులు ఎంపీలైతే వారిని మహిళగా పరిగణించకూడదని చట్టమేమీ చెప్పడంలేదు" అని పేర్కొన్నారు. అందుకు జస్టిస్ గవాయి బదులిస్తూ "హైకోర్టు మీరు మహిళకాదని చెప్పలేదు. కానీ దుర్బల మహిళకాదని పేర్కొంది" అని గుర్తుచేశారు. అందుకు ముకుల్‌రోహత్గీ స్పందిస్తూ... సుప్రీంకోర్టు ఇచ్చిన తాజా తీర్పుల నేపథ్యంలో ఆ వాదనలేవీ నిలవబోవన్నారు. ఈ వాదనలు విన్న అనంతరం జస్టిస్ గవాయి ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తామని చెప్పారు. అప్పుడు ముకుల్‌రోహత్గీ జోక్యం చేసుకుంటూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరగా, అందుకు న్యాయమూర్తి తిరస్కరించారు. అవతలిపక్షం వాదనలు వినకుండా అలా ఇవ్వలేమని స్పష్టంచేశారు. ప్రతివాదులకు నోటీసులు జారీచేస్తూ తదుపరి విచారణను ఈనెల 20కి వాయిదా వేశారు.

# వైఎస్, జగన్ వల్లే కృష్ణా జలాల్లో అన్యాయం

- మొదటి పేజి తరువాయి

కలిగిందని పేర్కొన్నారు. అలాంటి తప్పులు తాము చేయబోమని.. ఆంధ్రప్రదేశ్ నీటి హక్కులను కాపాడతామని తేల్చిచెప్పారు. తాజా ట్రైబ్యునల్ అంశాలు, పరిణామాలపై రామానాయుడితో సోమవారం 'ఈనాడు' మాట్లాడినప్పుడు ఆయన ఈ విషయాలు వెల్లడించారు. జగన్ ప్రభుత్వం మెతక వైఖరి అవలంబించిందన్నారు. న్యాయపరంగానూ, అపెక్స్ కౌన్సిల్‌లోనూ సరిగా పోరాడలేదని విమర్శించారు. కేంద్రం అక్టోబరులో బ్రిజేష్ ట్రైబ్యునల్‌కు అదనపు అంశాలు అప్పజెబుతూ నోటిఫికేషన్ విడుదలయ్యే ముందే జగన్ స్పందించి రాష్ట్ర హక్కులు తెలియజేసి, ఆ నోటిఫికేషన్ రాకుండా చూసి ఉంటే సమస్య వచ్చి ఉండేది కాదన్నారు. ఆ విషయంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. తెదేపా ప్రభుత్వం అలాంటి మెతకవైఖరి అవలంబించబోదన్నారు. ఆ నోటిఫికేషన్ ఉపసంహరించుకునేలా కేంద్రానికి మరోసారి లేఖ రాస్తామని చెప్పారు.

తుంగభద్ర ప్రాజెక్టు వద్దకు మంత్రి

తుంగభద్ర ప్రాజెక్టు గేటు కొట్టుకుపోయిన నేపథ్యంలో పరిశీలనకు మంత్రి రామానాయుడు, ఇంజినీర్ ఇన్ చీఫ్ ఎం.వెంకటేశ్వరరావు సోమవారం సాయంత్రం బయలుదేరి వెళ్లారు. ఉదయాన్నే వెళ్లాల్సి ఉన్నా విమానం అనుకోకుండా రద్దయింది. జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ ఉదయమే వెళ్లి తుంగభద్ర బోర్డు అధికారులతో భేటీ అయ్యారు. అక్కడి పరిస్థితిపై చర్చించారు.

# తుంగభద్రకు స్టాప్‌లాగ్

గల్లంతైన తుంగభద్ర డ్యాం 19వ గేటు స్థానంలో స్టాప్‌లాగ్ ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. నీటిని మరీ క్రస్టుగేట్ల దిగువకు తగ్గించకుండా అంతకన్నా ముందే స్టాప్‌లాగ్ ఏర్పాటు చేయాలని తుంగభద్ర బోర్డు, కర్ణాటక, ఏపీ అధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం జలాశయంలో 97 టీఎంసీల నీటినిల్వ ఉంది. గేటు కొట్టుకుపోయిన సమయం నుంచి సోమవారం రాత్రి 9 గంటల వరకు మొత్తం 8 టీఎంసీల నీళ్లు ఖాళీ అయ్యాయి. గడిచిన 24 గంటల్లో జలాశయంలోకి సగటున 25,571 క్యూసెక్కుల వరద వస్తోంది. 19 గేట్లు ఎత్తి 99,567 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.తొలుత డ్యాం క్రస్టుస్థాయి 1613 అడుగుల వరకు నీటిని వదిలేసి ఆ తర్వాత కొట్టుకుపోయిన గేటు వద్ద స్టాప్‌లాగ్ ఏర్పాటు చేయాలని భావించారు. ప్రస్తుతం అలా కాకుండా క్రస్టుస్థాయి కన్నా ఎగువకు నీళ్లు ఉన్న సమయంలోనే స్టాప్‌లాగ్ ఏర్పాటు చేయాలని అనుకుంటున్నారు. ఇలాచేయడంతో నీటిని పూర్తిగా వృథా చేయకుండా చూడవచ్చనే భావనతో ఉన్నారు. జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ సోమవారం ప్రాజెక్టును సందర్శించారు. అక్కడ పరిస్థితులను పర్యవేక్షించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లిన కేంద్ర ఆకృతుల సంస్థ చీఫ్ ఇంజినీర్ తోట కుమార్ బృందం కూడా బోర్డు అధికారులతో మాట్లాడింది. కొత్త స్టాప్‌లాగ్ డిజైన్లు తదితర అంశాలు పరిశీలించింది.

**స్టాప్‌లాగ్ ఎలిమెంట్ల తయారీ ప్రారంభం**

కొట్టుకుపోయిన గేటు వద్ద స్టాప్‌లాగ్ ఎలిమెంట్లు ఏర్పాటు చేసేందుకు హొసపేటె సమీపంలోని ఓ వర్క్‌షాప్‌లో వాటి ఫ్యాబ్రికేషన్ సాగుతోంది. మొత్తం అయిదు ప్లేట్లలా తయారుచేస్తున్నారు. అందులో తొలుత మూడు ప్లేట్లు ఏర్పాటు చేస్తారు. రెండు రోజుల్లో వీటి తయారీ పూర్తవుతుందని ఏపీ అధికారులు తెలియజేశారు. మూడు ప్లేట్ల ఏర్పాటు పూర్తయిన తర్వాత మళ్లీ రెండు రోజుల గడువు ఇచ్చి మరో రెండు ప్లేట్లతో కొట్టుకుపోయిన గేటు ఖాళీ ప్రదేశాన్ని పూర్తిగా మూసివేస్తారు. నీటి ప్రవాహం ఉండగా స్టాప్‌లాగ్ ఏర్పాటుకు సాధ్యం కాకపోతే నీటిని మరింత తగ్గించి ఆ తర్వాత ప్రయత్నించాలని నిర్ణయించారు.

## త్రాగడానికి నీళ్లు లేవు మంచినీళ్లు ఇప్పించండి మహాప్రభో.

- పెదగంగారం గ్రామస్తుల వినతి.



**సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :**ములుగు జిల్లా వాజేడు మండలం పెదగంగారం గ్రామంలో గత పది రోజులుగా మంచినీళ్లు బందు కావడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రక్షిత మంచినీటి సరఫరా పథకం లో వచ్చిన లోపాలు ,రిపేర్లు కారణంగా మరమ్మత్తులు చేయకపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ మోటార్ స్టార్టర్ లో రిపేర్లతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ఈ విషయంపై గ్రామస్తులు పది రోజులుగా పంచాయతీ కార్యదర్శికి మొరపెట్టుకున్న పట్టించుకోవటం లేదని, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి పంచాయతీ ప్రజలకు అందుబాటులో లేకుండా దూర ప్రాంతాల్లో నివసిస్తూ, అప్పుడప్పుడు వచ్చి వెళ్తుంటారని, మంచినీరు బంద్ అయి పది రోజులైనా పట్టించుకోవటం లేదని , గ్రామస్తులు ములుగు జిల్లా ఉన్నతాధికారులకు చర వాణీ ల ద్వారా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. మిషన్ భగీరథ, గ్రామపంచాయతీ రక్షిత మంచినీటి సరఫరా పథకాలు పది రోజులుగా పనిచేయకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్త ం చేస్తున్నారు. తమకు మంచినీళ్లు సౌకర్యం కల్పించి ఆదుకోవాలని, గ్రామస్తులు మంచినీటి సరఫరా పథకం పని చేయకపోవడంతో కలుషితమైన మంచినీళు తాగి అస్వస్థ కు గురవుతున్నమని, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మంచినీటి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు ముక్తకంఠంతో జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, ఆర్డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రైలు ఢీకొట్టడంతో తండ్రి కూతుర్లు ఘోర దుర్మరణం



**సి.కె న్యూస్ చేగుంట ఆగస్టు 13 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )** మేడ్చల్ జిల్లా గౌడవెల్లి రైలు ప్రమాదంలో మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన .తొగారి కృష్ణ వయసు 35 సంవత్సరాలు కూతురు వర్షిత 7 సంవత్సరాలు 2 వ.కుతూరు వారిని. 4 సంవత్సరాలు . తండ్రి ఇద్దరు కూతుళ్లు మృతి చెందారు ట్రాక్ మెయిన్ గౌడవెల్లి రైల్వే స్టేషన్ వద్ద పనులు చేసేందుకు వెలేవాడు కూతుర్లకు సెలవు దినం కావడంతో కూతుళ్లను సైతం ప్రతిరోజు వెలేపన్ని వద్దకు తన కుమార్తెలను తీసుకెళ్లి .పనులు చేస్తుండగా. వేగంగా వచ్చిన రైలు డి కొట్టడంతో తండ్రి ఇద్దరు కూతుర్లు.సహా మృతి చెందారు. అక్కడ కొంతమంది వారు వారి పిల్లలు లేకపోవడం గమనించడంతో .ముక్కలు ముక్కలుగా రైల్వే ట్రాక్ పై పడి ఉనయని . గమనించి విషయం స్టేషన్ అధికారులకు సమచారం .ఇచ్చారు. అధికారులు పోలీస్ సిబ్బందికి ఫిర్యాదు చేశారు.

## భారతదేశ స్వతంత్రం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్.

- విద్యారంగ సమస్యల ఉద్యమ కెరటం.
- పవన్ సాయి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 12,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అశ్వాపురం లో ఏఐఎస్ఎఫ్ 89 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది,
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, పాల్గొని మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, స్వతంత్రం రాకపూర్వమే దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం అని, ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్,ఆజాద్ ఇంకా ఎందరో అమరవీరుల ఆశయ సాధన కోసం బాబ్రుద్దీన్ బాసు,ప్రేమ్ నారాయణ భార్గవ్ ల నాయకత్వాన 1936 ఆగస్టు 12న ఏ ఐ ఎస్ ఎఫ్ ఆవిర్భవించింది అని,ఆనాటి నుండి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిసచెర నుంచి మాతృభూమికి విముక్తి కై సాగిన వీరోచిత స్వాతంత్ర ఉద్యమంలో,తెలంగాణ రైతాంగ పోరాటంలోలి, నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ విద్య పరిరక్షణకై, శాస్త్రీయ విద్య కామన్ విద్యా విధానం అమలుపై నిరంతర పోరాటాలు కొనసాగిస్తూ ,నేడు విద్యా రంగా సమస్యల పై అనేక పోరాటాలు నిర్వహిస్తున్న రాష్ట్రంలో దేశంలో బలమైన సంఘం గా గుర్తింపు పొందిన ఇలాంటి సంఘంలో బాధ్యులుగా ఉన్నందుకు గర్వపడుతున్నామని వారు అన్నారు
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గం కార్యదర్శి, అక్కినపల్లి నాగేంద్రబాబు,
ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కొప్పుల ఆదిత్య రామ్, ఈతలపాటి సాయికిరణ్, కత్తులవినోద్ కుమార్, రాము, రఘు, వంశీ, తదితరులు పాల్గొన్నారు..

## ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలందించిన అర్జీలను సత్వరమే పరిష్కార చర్యలు చేపట్టాలి....

- జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 12:**ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలందించిన అర్జీలను ప్రత్యేక దృష్టితో సత్వరమే పరిష్కార చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం రోజున కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 72 అర్జీలను స్వీకరించారు.అందులో రెవిన్యూ శాఖ 55, ఎంప్లాయిమెంట్ 5, పంచాయతీ రాజ్ 4, అటవీ శాఖ 2, మున్సిపాలిటీ 2, శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్,జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శోభారాణి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చేగుంట జిల్లా పరిషత్ హై స్కూల్ కు సౌండ్ సిస్టం బహుకరించిన . మేడిపల్లి చక్రధర్



**సికె న్యూస్ చేగుంట ఆగస్ట్13 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ
చేగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఆరు సంవత్సరాల నుండి పనిచేసి, పదోన్నతి పై వెళ్లిన, మేడిపల్లి చక్రధర్ మాసాయిపేట వాస్తవ్యులు చేగుంట పాఠశాలకు సౌండ్ సిస్టం అందించినందుకు పాఠశాల హెచ్ఎం నీరజ మాట్లాడుతూ పాఠశాలలో జరిగే వివిధ కార్యక్రమాలకు చాలా ఉపయోగపడుతుందని, పాఠశాలకు సౌండ్ సిస్టం అందించినందుకు, చక్రధర్ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు,రఘుపతి,రాజేశ్వర్, సుధాకర్ రెడ్డి, లక్ష్మణ్, వెంకటేష్, మనోహర్, సురేందర్, రాధా, భవాని, శ్రీ వాణి, సరస్వతి, రమ, రమాదేవి, ఉమాదేవి,శారద,శృతి,సత్యనారాయణ,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలి తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్




**సి.కె న్యూస్ చేగుంట ఆగస్టు 13 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )** చేగుంట మండల్ వడియారం హై స్కూల్లో . జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవత్ సురేష్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న కేజీబీవీ బోధన, బోధనేతర సిబ్బందికి మినిమం టైం స్కేల్ (యం టి యస్) వర్తింపచేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చేగుంట తపస్ మండల శాఖ ఆధ్వర్యంలో చేగుంట మండలంలోని వడియారం, పోలంపల్లి, ఆదర్శ పాఠశాల, కేజీవిబి పాఠశాలలలో సభ్యత్వం నమోదు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విద్యార్హతలు కలిగి, అర్హత పరీక్షలో మెరిట్ కమ్ రోస్టర్ ద్వారా ఎంపికై గత కొన్ని సంవత్సరాలుగా చాలీ చాలని వేతనాలతో పనిచేస్తూ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, సీ ఆర్ టీలు, పీ జీ సీ ఆర్ టీ లు మరియు బోధనేతర సిబ్బంది తీవ్రమైన ఆర్థిక సమస్యలతో మనోవేదనకు గురవుతున్నారు. సుప్రీంకోర్టు నిర్దేశాలకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సిన ప్రభుత్వం వీరిపై అధిక పని భారాన్ని మోపుతూ నామమాత్రపు వేతనాలు చెల్లించడం విచారకరమన్నారు. ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించాలని, 0 1 0 కింద వేతనాలు చెల్లించాలని, పెండింగ్లో ఉన్న నాలుగు డీలను వెంటనే ప్రకటించాలని, క్యాష్ లెస్ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, అమరేశ్వరి,బక్కప్ప, శ్రీనివాస్, పద్మ, సునీత, సునీత హెలెన్, సిద్ధిరాములు, వసంత తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా....



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 12:**భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం రోజున నిర్వహించిన హర్ ఘర్ తీరంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, ఉపాధ్యక్షులు కంతుల శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచన మేరకు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవని పురస్కరిం చుకొని చేపట్టిన హర్-ఘర్ - తిరంగా కార్యక్రమం లో విద్యార్థులు యువకులు స్థానిక బస్టాండ్ ఆవరణ నుండి ర్యాలీ చేపట్టారు అనంతరం స్థానిక స్వామి వివేకానంద విగ్రహనికి పూలమాల వేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని, విద్యార్థులు యువకులు దేశభక్తులుగా మారితేనే దేశం సంపన్నంగా ఉంటుందని, ప్రతి ఒక్క భారతీయుడు భారతదేశం పై ప్రేమ పెంచుకునే జాతీయ వాదులుగా మారుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు భోగ శివ, మండల అధ్యక్షులు మధు, తెరల శంకర్, పర్శి,చందు,జిల్లా ఉపాధ్యక్షులు బడుగు జహంగీర్, ఓ బి సి జిల్లా ప్రధానకార్యదర్శి కమిటీకారి కృష్ణ,పట్టణ అధ్యక్షులు నంద గంగేష్,ఐలి సందీప్, ప్రధానకార్యదర్శి కళ్లెం రాజు,పూల హనుమంత్, చుక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహ యూత్ అసోసియేషన్ (ఎస్ఎస్సి క్లాస్మేట్) ఆధ్వర్యంలో మృతిని కుటుంబానికి 50 కిలోల బియ్యం చేయూత...



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 12:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో స్నేహ యూత్ అసోసియేషన్ 1987- 88 ఎస్ఎస్సి క్లాస్మేట్ ఆధ్వర్యంలో మా చిన్ననాటి మిత్రులు అతి చిన్న వయసులో చనిపోవడం చాలా బాధాకరం మామిడాల రమేష్ వారి భార్య రజిత, కుమారులు మామిడాల భరత్, సంపత్, కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి. విశ్వనాథం గౌడ్, ప్రధాన కార్యదర్శి గడ్డం. సిద్ధులు, మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, మామిడాల అశోక్ ,కార్యవర్గ సభ్యులు పరుష. బంగారయ్య, గంధమల్ల ఆంజనేయులు, గుండె యాదగిరి, మామిడాల గణేష్, మామిడాల మధు, విట్టల్, భాను, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజి కోసం భూపరిశీలిన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు బీర్ల ఐలయ్య



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 12:**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో 64 వసర్వే నెంబర్ లో మెడికల్ కాలేజి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంత్ జెండగే తో కలసి భూమిని పరిశీలించారు.మెడికల్ కాలేజి కి అవసరమయ్యే 20 ఎకరాల భూమిని పరిశీలించారు.వీరితో పాటు ఆర్డీవో,ఎమ్మార్వో,ఇతర అధికారులు,తదితరులు,స్థానికులు ఉన్నారు.

# సర్దార్ సర్వాయిపాపన్న సేవ పురస్కారం నాలో మరింత బాధ్యతను పెంచింది.....

- సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడసంఘము రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్



**సి కే న్యూస్ (సంపత్) ఆగస్ట్ 12:** జై గౌడసేన జాతీయ సంఘము ఆధ్వర్యంలో హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కే%శీ%ద్ర%శీ%లో మోర్ల ఏడుకొండలుగౌడ్ అధ్యక్షతన వివిధ రంగాల్లో సేవలు అందించిన గౌడ అనిముత్యాలకు సేవ పురస్కార అవార్డులు అందజేశారు.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడసంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ హాజరై మాట్లాడుతూ..సర్వాయిపాపన్న వారసులుగా రొండు తెలుగు రాష్టాల్లో గౌడులను ఐక్యం చేసి రాజ్యాధికారమే లక్ష్యంగా కలిసి పనిచేయాలన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్టంలో 10 శాతం లిక్కర్ షాపుల్లో గౌడ్స్ కు రిజర్వేషన్ ఇస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన చేయటం శుభపరిణామని కానీ గీత వృత్తి దారుల సొసైటీలకు ఇస్తే ఇంకా బాగుంటుందని దీనిపై పునరాలోచన చేయాలని వీరస్వామిగౌడ్ అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి లోపల జనగామ జిల్లాకు పాపన్న పేరు ప్రకటించాలని డిమాండ్ చేశారు త్వరగా హుసేన్ సాగర్ ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం నెలకొల్పాలన్నారు.సర్వాయి పాపన్న అందించిన స్పూర్తితో గౌడులను ఏకం చేసి బహుజనులను చైతన్యం చేస్తు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పోయిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గలో ఎం ఎల్ ఏ గా పోటీ చేసి సర్వాయిపాపన్న వారసునిగా బహుజన జాతులకు మార్గదర్శిగా నిలిచినందుకు జై గౌడసేన జాతీయ సంఘము వ్యవస్థాపకులు మోర్ల ఏడుకొండలు గౌడ్ వారి సంఘము రొండు తెలుగు రాష్టాల నాయకులచేతుల మీదుగా సేవ పురస్కారం అందుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ సేవ పురస్కారం రావటం చాలా ఆనందంగా ఉందని ఇదే స్పూర్తితో పలు సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకు వచ్చి మరింత సేవకార్యక్రమాలు అందిస్తానని వీరస్వామిగౌడ్ అన్నారు.హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కే%శీ%ద్రంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సర్దార్ సర్వాయిపాపన్న సినీ హీరో పంజాల జైహింద్ గౌడ్ రిటైర్డ్ డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ గౌడ హాస్టల్ అధ్యక్షులు మోతె చక్రవర్తి గౌడ్ వివిధ గౌడ సంఘాల నాయకులు అంబాల నారాయణ గౌడ్ నక్కా కృష్ణాగౌడ్ నోముల సిద్దు గౌడ్ సినీ దర్శకుడు ముక్కెర వినయ్ బాబు గౌడ్ జిబిఎన్ చైర్మన్ చీకటి ప్రభాకర్ గౌడ్ పంజాల శ్రవణ్ గౌడ్ కలర్ సత్తన్న గౌడ్ కప్పల రవిగౌడ్ కూరేళ్ల వేములయ్య గౌడ్ న%శీ%గెడ్డ రంగారావు గౌడ్ మట్ట వీరబాబు గౌడ్ మోర్ల కామేశ్ గౌడ్ తాళ్లపెల్లి హరికుమార్ గౌడ్ యామ మురళి గౌడ్ పడాల నిరంజన్ గౌడ్ తెలుగు రాష్టాల గౌడ సోదరులు పాల్గొన్నారు

# కేరళ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- వయనాడ్ ప్రాంత వాసులకు ప్రజలు బాసటగా నిలవాలి
- ఏ ఐ వై ఎఫ్ ఆధ్వర్యంలో వరద బాధితుల నిధి సేకరణ కార్యక్రమం




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**
కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లో ఇటీవల సంభవించిన వరదల కారణంగా కొండచరియలు విరిగిపడ్డ ఘటనలో వందలాది ప్రజలు మృత్యువాత పడ్డారు, వేలాదిమంది నిరాశ్రయులు అయిన బాధితులకు అండగా నిలవాలని %ూాశ్ఖీ% తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండల కమిటి ఆధ్వర్యంలో వరద బాధితుల నిధి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.
ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్,సీపీఐ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రానికి చేయూతగా 5వేల కోట్లను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడ ఆకస్మిక విపత్తులు సంభవించినా ప్రజలంతా ఐక్యమత్యంతో సహాయసహకారాలు అందిచాల్సిన బాధ్యత పౌరులపై ఉంటుందని వారు ఉద్ఘటించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సహాయక చర్యలను వేగవంతం చేసుకోవడానికి పటిష్ట అధికార యంత్రాంగాన్ని తయారుచేయాలని వారు అన్నారు. అదేవిధంగా విపత్తులను ముందుగానే పసిగట్టడానికి మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని వారు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి నయీమ్, సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సుద్దాల సాయికుమార్,మేడి దేవేందర్ మహిళా సమాఖ్య నాయకురాలు గుర్రం రాజమణి,సిపిఐ నాయకులు బొబ్బల లాల్ రెడ్డి,కలువల నర్సయ్య,పంజాల వెంకటేష్ ఇంజమీరి నర్సింహ్మతదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



**సికె న్యూస్ చేగుంట ఆగస్టు 13 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )**చేగుంట మండల్ బోనాల గ్రామానికి చెందిన కుమ్మరి స్వామి వయసు 41 సంవత్సరాలు . తండ్రి రాజయ్య .కులము కుమ్మరి వృత్తి వ్యవసాయం నిన్న రాత్రి సమయంలో చేపలు పట్టడానికని బోనాల గ్రామ శివారులోని పోచమ్మ చెరువు లోనికి వెళ్ళినాడు అని తిరిగి రానందున చెరువు దగ్గరకు వెళ్లి చూడగా చెరువు కట్ట పైన బట్టలు అతనికి సంబంధించిన చెప్పులు ఉండగా అనుమానం వచ్చి పోచమ్మ చెరువు నీటిలో వెతుకగా సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కుమ్మరి స్వామి మృతదేహం లభించినది అని కుమ్మరి స్వామి చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తు చేపల వల పు చిక్కుకొని చనిపోయినాడు అని అతని భార్య నిర్మల ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినారు.

# బౌద్ధ స్థూపాన్ని ప్రఖ్యాత పర్యాటక కేంద్రంగా మారుద్దాం

- ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి
- డిప్యూటీ సీఎం, మంత్రులతో కలిసి పరిశీలన

**సికె న్యూస్ ప్రతినిధి,నేలకొండపల్లి:** క్రీ.శ. ఒకటో శతాబ్ద కాలానికి చెందిన నేలకొండపల్లి వద్ద గల బౌద్ధ క్షేత్రాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుదామని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్ తో కలిసి బౌద్ధ స్తూపం చుట్టూ తిరిగి.. అక్కడి పరిసరాల్లో కలియతిరిగి పరిశీలించారు. ఆర్కియాలజీ డిప్యూటీ డైరెక్టర్, అధికారుల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్నారు. పర్యాటకులను, బౌద్ధ భిక్షువులను ఆకట్టుకునేలా అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని, అందుకు అనుగుణంగా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాల్సి ఉందని అన్నారు. ఇక్కడి స్థూపం దక్షిణ భారతదేశంలోనే అతి పెద్దది కావడం విశేషమని, శతాబ్దాల చరిత్ర కలిగిన దీని ఆనవాళ్లు పదిలంగా ఉండేలా పనులకు ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈ క్షేత్రం వెంట ఉన్న చెరువులో బోటింగ్ ఏర్పాటు చేసి.. సందర్శకులు, పర్యాటకులను ఆకట్టుకోవచ్చని అన్నారు. ఉప ముఖ్యమంత్రి, ఇద్దరు మంత్రులు, ఎంపీ స్వయంగా ఈ ప్రాంతానికి వచ్చి.. పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తామని అభయం ఇవ్వడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

భక్త రామదాసు గృహ సందర్శన



తెలుగు వాగ్గేయకార ఆద్యులు, భద్రాచల శ్రీ సీతారామ దేవస్థానం నిర్మించిన భక్త రామదాసు(కంచర్ల గోపన్న) నాలుగు శతాబ్దాల కిందట జీవించిన నేలకొండపల్లిలోని ఆయన స్వగృహాన్ని, పక్కనే నిర్మాణంలో ఉన్న నూతన ధ్యాన మందిరాన్ని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సందర్శించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు లతో కలిసి అక్కడ ప్రత్యేక పూజలు చేశారు. భక్త రామదాసు వినియోగించిన బావిని స్వయంగా పరిశీలించారు. అప్పటి విశేషాలను అర్చకులు, స్థానికుల ద్వారా తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో.. మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, కొప్పుల చంద్రశేఖర్ రావు, వెన్నపూసల సీతారాములు, బొడ్డు బొందయ్య, నాగేశ్వరరావు, చిత్తూరి అచ్చయ్య, మామిడి వెంకన్న, వేగినీటి లక్ష్మీ నరసయ్య, బచ్చలకూరి నాగరాజు, మైసా శంకర్, షేక్ మదర్ సాహెబ్, అంజిని, బోయిన వేణు, సీత, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమం





**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ గారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా యాత్రను చేయడం జరిగింది,అలాగే మహనీయుల విగ్రహాల శుభ్రతలో భాగంగా సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని శుభ్రం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బండారి సత్యనారాయణ గారు, %దీజీవీ% మండల పార్టీ అధ్యక్షుడు పైళ్ల ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్,%దీజీవీ% మండల అధికార ప్రతినిధి సూర్య,బూత్ అధ్యక్షులు యస వెంకటరెడ్డి, లోడ్ వెంకటయ్య,సీనియర్ నాయకులు స్వామి పరకాల రాంబాబు వనం మధు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ లో పిర్యాదు చేస్తున్న రాక్స్ యూత్.



**సి కే న్యూస్ రాజపేట ,ఆగస్టు 12:** రాజపేట మండల కేంద్రంలోని నెహ్రూ నగర్ లో చెలిమిడి వెంకటేష్ అనే వ్యక్తి రోడ్డుకు ఉన్న 80 గజాల గ్రామపంచాయతీ స్థలంలో అక్రమ నిర్మాణం కట్టడంపై పూర్తి విచారణ జరపాలని గ్రామంలో ఉన్న "రాక్స్" యూత్ సభ్యులు సోమవారం గ్రీవెన్స్ లో కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు.

# మాదకద్రవ్యాల వలన యువతకు నష్టం జరుగుతుంది

- విద్యార్థులు అధ్యాపకుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మార్క్ పోలోనియస్



**సీకే న్యూస్ ప్రతినిధి న్యూస్, కొల్లాపూర్:**
కొల్లాపూర్ పట్టణ పరిధిలోని ఉన్న పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ కొల్లాపూర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మార్క్ పోలోనీయస్ ఆద్వర్యంలో "నషా ముక్త్ భారత్ అభియాన్" మాదకద్రవ్య రహిత భారత్ ప్రచార కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డా మార్క్ పోలోనీయస్ విద్యార్థులతో అధ్యాపకుల చేత ప్రతిజ్ఞ చేయించారు కళాశాల ప్రిన్సిపాల్ డా మార్క్ పోలోనీయస్ మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్తు గురించి ఆలోచించడం మంచిదనీ, మాదకద్రవ్యాల వలన యావత్ భారత ప్రజలకు యువతకు నష్టం జరుగుతుందనీ వారు తెలిపారు కాబట్టి అందరూ అలాంటి వాటికి దూరంగా ఉండాలని కళాశాల ప్రిన్సిపల్ కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు బోధనేతర సిబ్బంది అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# మణుగూరు పీకే ఓసి సెక్షన్ 2 ప్లేడేల సంఖ్య పెంచాలి .

- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా ఎస్ ఓ టు జిఎం డి.
- శ్యామ్ సుందర్ కి వినతి పత్రం అందజేసిన నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 12,**పీకే ఓసి సెక్షన్ 2 లో ప్లేడేల సంఖ్య పెంచాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సోమవారం ఏరియా ఎస్ ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ కి వినతి పత్రం అందజేశారు , ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ మాట్లాడారు. వర్షాకాల నేపథ్యంలో పీకే ఓసి సెక్షన్-2 లో ఆదివారం వారాంతపు సెలవు రోజున ఉత్పత్తి ప్రక్రియ కొనసాగింపు లో భాగంగా అమలులో ఉన్న ప్లే డే ల సంఖ్య గత నాలుగు వారాలుగా భారీగా కుదించారని . ఆర్థిక పరంగా ఆపరేటర్లకు ఇతర కార్మికులకు నష్టకరమైన ఈ చర్య ఆపరేటర్లలో తీవ్ర అసంతృప్తి కి కారణం అయిందన్న విషయం అనంతర పరిస్థితులు యాజమాన్యాని కి తెలిసిందే ఐనా కారణం ఏమైనా ఉత్పత్తి ఉత్పాదకత లలో ప్రధాన పాత్ర పోషించే ఆపరేటర్లకు మరియు ఇతరులకు దయచేసి వచ్చేవారం నుండి ప్లే డే ల సంఖ్య పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు అంగోత్ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

**ఏరియా హాస్పిటల్ లో ఏసీలు మరమ్మత్తులు చేపించాలి.**

ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేత మణుగూరు ఏరియా హాస్పిటల్ లో క్యాజు వాలిటీలో ఏసీలు పనిచేయక పేషెంట్లు చాలా ఇబ్బంది కి గురవుతున్నారని దయచేసి వెంటనే ఏసీలు మరమ్మతులు చేయించేందుకు తగు చర్యలు చేపట్టాలని ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్ కి సోమవారం ఆయన కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. రెండు రోజులలో ఏసీలు మరమ్మతులు చేపిస్తామని ఏరియా ఇంజనీర్ శ్రీనివాస్ హామీ ఇచ్చారని పాషా తెలిపారు
ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు ఏ మంగీలాల్ పాల్గొన్నారు.

# గుండెపోటుతో ఆర్మీ జవాన్ మృతి

గౌరవ వందనం చేసి కుటుంబీకులకు మృతదేహం అందజేత



**చిత్తూరు జిల్లా ,పలమనేరు నియోజకవర్గం, బైరెడ్డిపల్లి మండలం, ఆగస్టు 12, సీకే న్యూస్.**
బైరెడ్డిపల్లి మండలం, గొల్ల చీమనపల్లి గ్రామానికి చెందిన, కొండల రాజారెడ్డి కుమారుడు, కొండల నవీన్,జమ్మూకాశ్మీర్ నందు,ఆర్మీలో,జవాన్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం అర్ధరాత్రి గుండెపోటుతో మరణించాడని, ఆర్మీ అధికారులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సోమవారం సాయంత్రం నాలుగున్నర గంటలకు, ఆర్మీ అధికారులు, కొండల నవీన్ చేసిన సేవలకు, ఆయన మృతదేహం వద్ద కవాతు నిర్వహించి, గౌరవ వందనం చేసారు. అనంతరం అంబులెన్స్లో సొంత గ్రామమైన గొల్ల చీమనపల్లికి మృతదేహాన్ని తరలించగా....
గ్రామం నందు విషాదఛాయలు అలుముకున్నాయి.

# స్వాతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలి.

- జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఆగస్టు 12,** మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జియం దుర్గం రామచందర్ ఏరియా ఉన్నత అధికారులతో జరిగిన సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ... ఆగష్టు 15న సింగరేణి ఆధ్వర్యంలో జిఎం కార్యాలయ ప్రాంగణంలో మరియు పివి కాలనీ కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించబడే స్వాతంత్ర దినోత్సవం %-% 2024 వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గాను సంబందిత ఉన్న అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ... స్వాంతంత్ర దినోత్సవ ప్రధాన వేడుకలను తిలకించేందుకు సింగరేణియు లు మరియు వారి కుటుంబ సభ్యులతో పాటు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చే వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు కమ్యూనిటీ హాల్ కు విచ్చేస్తారు కాబట్టి వేడుకల ప్రాంగణాల ను మామిడి తోరణాలతో, త్రివర్ణ పతాకాల తో అలంకరింప చేయాలి. పతాక ఆవిష్కరణ ఏర్పాట్లతో పాటు తగినన్ని కుర్చీలు, మంచి నీటి సదుపాయం కూడా ఏర్పాటు చేయాలని జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలియజేశారు.

ఈ సమీక్షా సమావేశంలో ఎస్ఓ టు జిఎం డి శ్యామ్ సుందర్ , ఏజితఎం సివిల్ వెంకటేశ్వర్లు, డిజిఎం (ఐఈడ్డి) కే వెంకట్ రావు, డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ , ఎస్ఈ( ఈ,ఎం) ఎన్. మధుసూధన్, సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి పార్టీలకతీతంగా తరలివచ్చిన టిడిపి, బిజెపి, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు

- కాంగ్రెస్ కార్యకర్త, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి అశోక్
- షాద్ నగర్ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు





**సి కే న్యూస్ :ఆగస్టు 12:**పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా మొట్టమొదటిసారి ఎన్నడూ లేనివిధంగా షాద్ నగర్ పట్టణ అభివృద్ధిలో అందరిని భాగస్వాములు చేస్తూ అందరి బాధ్యతను పెంచుతున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మరియు మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, భీశ్వ కిష్టయ్య, బిజెపి నేత అందే బాబయ్యలకు తదితర నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు అని కాంగ్రెస్ కార్యకర్త, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యక్తిగత కార్యదర్శి లింగారెడ్డి గూడ అశోక్ తెలిపారు. పట్టణ చౌరస్తా సుందరీకరణ అదే విధంగా విస్తరణ పనులు చేపట్టేందుకు అందరిని భాగస్వాములను చేస్తూ అభివృద్ధిని ఆకాంక్షిస్తున్న వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు అని అశోక్ తెలిపారు. షాద్ నగర్ రాజకీయ చరిత్రలో ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే కూడా చేయని విధంగా భేషజాలలు పక్కనపెట్టి ఆత్మీయంగా అందరినీ పలకరించి అభివృద్ధిలో అందరి సూచన సలహాలను పాటిస్తూ, అభివృద్ధిలో సహకరించాలని కోరుతున్న వైనం సరికొత్త ఒరవడి సృష్టిస్తుందని అశోక్ తెలిపారు. పట్టణ చౌరస్తా సుందరీకరణ జరిగి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమైతే షాద్ నగర్ పట్టణం అభివృద్ధి పథంలో తొలి అడుగు వేస్తుందని అన్నారు. ఇక మలి అడుగులో కూడా అందరి భాగస్వామ్యం సహకారం అవసరమవుతుందని అందరూ కలిసికట్టుగా రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చిన నాడే నియోజకవర్గ అభివృద్ధి సైతం సులువుగా మారుతుందని అశోక్ తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిస్వార్ధంగా చేస్తున్న కృషి సఫలీకృతం అయిందని అదేవిధంగా కాంగ్రెస్ టిడిపి బిజెపి పార్టీలతో పాటు మిగతా పార్టీలు కూడా ఈ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా ఈ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పట్టణ అభివృద్ధికి సహకరించాలని అశోక్ తెలిపారు. పట్టణంలో విస్తరణ పనుల కోసం భవన యజమానులను ఒప్పించి మెప్పించే విధంగా కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలిపారు. ఈ అభివృద్ధిలో అన్ని పార్టీలను ప్రజాసంఘాలను అందరిని ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. రాజకీయ పార్టీలను పక్కనపెట్టి అభివృద్ధి మాత్రమే జపంగా సాగిపోతున్న ఎమ్మెల్యే శంకర్ కు అండదండగా నిలవాలని కోరుకుంటున్నాను అని అశోక్ స్పష్టం చేశారు..

# తాజా మాజీ సర్పంచ్ .పుట్టినరోజు వేడుకలు ఘనంగా

- కాంగ్రెస్ మండల్ కమిటీ ఆధ్వర్యంలో





**సి కె న్యూస్ ఆగస్టు 13 రిపోర్టర్ ( కొండి శ్రీనివాస్ )** చేగుంట మండల్ రాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్ పుట్టినరోజు వేడుకలు .చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. వారికి శాలువతో సత్కరించి శు భాకాంక్షలు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల్ ప్రెసిడెంట్. వడ్ల.నవిన్. ఉపాధ్యక్షుడు శ్రీనివాస్. మండల జనరల్ సెక్రెటరీ.
కొండి. శ్రీనివాస్. ఎండి ముజామిల్.మహేష్. కిసాన్ మండల అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్. మండల్ సోషల్ మీడియా అధ్యక్షుడు మోహన్ నాయక్..ఓసం. చీకెన్ సాబర్.తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.

- పంచాయతీ కార్మికుల నిరసన దీక్షను ప్రారంభించిన మచ్చ వెంకటేశ్వర్లు.
- సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటం ఆగదు.
- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్.
- పంచాయతీ కార్మికుల సమస్యలపై ఆర్డిఓ కి వినతి పత్రం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 12,** గ్రామపంచాయతీ కార్మికుల ఒకరోజు సమ్మె శిబిరాన్ని ప్రారంభించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులు సమ్మె చేసినప్పుడు వారి సమ్మెను పట్టించుకోకపోతే ఆనాడు ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు శిబిరాల వద్దకు వచ్చి అనేక ఉపన్యాసాలు ఇచ్చి మేము అధికారంలోకి వస్తే గ్రామ పంచాయతీ కార్మికుల కనీస వేతనం 26000 చేస్తామని అర్హులైన వాళ్ళందరిని పర్మినెంట్ చేస్తామని పని భద్రత కల్పిస్తామని వారి సమస్యలు మొత్తం పరిష్కరిస్తామని ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను కనీసం పట్టించుకునే పరిస్థితిలో లేదని విమర్శించారు. ఒక్కరోజు సమ్మెతో సరిపెట్టామని భవిష్యత్తు లో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో నిరవధికసమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమ్మె అనంతరం ర్యాలీగా ఆర్డిఓ ఆఫీస్ కి వెళ్లి అక్కడ నిరసన తెలియజేసి ఆర్డిఓ గారికి గ్రామపంచాయతీ సమస్యల మీద వినతి పత్రం అందించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ మేము గతంలో జిల్లా కలెక్టర్ కి రాష్ట్ర కమిషనర్ కి రాష్ట్ర మంత్రి సీతక్క కి అనేక దఫాలుగా గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల మీద రిప్రజెంటేషన్ ఇచ్చినమని గుర్తు చేశారు. అయినా ప్రభుత్వాలు స్పందించడం లేదని కావున వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని తెలుపుతూ ఇప్పటికైనా కనీస వేతనం 26,000/- ఇవ్వాలని పని భద్రత కల్పించాలని అర్హులైన వారిని కార్యదర్శులుగా మల్టీ పర్పస్ విధానాన్ని ఎత్తివేయాలని కోరారు. అదేవిధంగా అందరికీ ఈఎస్ఐ,పిఎఫ్, ఇన్సూరెన్స్, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవోకి ఇచ్చినమని పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో వ్యాకాస జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి సిఐటియు పట్టణ నాయకులు ఎం నాగరాజు జి లక్ష్మణ్, రామకృష్ణ మురళి ప్రసాద్ గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు చెన్నకేశవులు, శ్రీను, మనోజ్ రెడ్డి, విజయ, భాను , రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# “గ్రీవెన్స్ డే” లో జిల్లా ఎస్పీ గారికి తమ సమస్యలను తెలుపుకున్న భాదితులు.

భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.









**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఆగస్టు 12,**గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యల తో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అట్టి సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. సోమవారం కార్యక్రమంలో మొత్తం 07 గురు భాదితులు ఎస్పీ ని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుపుకున్నారు. ఇందులో నలుగురు భాధితులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో తమ ఫిర్యాదుల మేరకు నమోదైన కేసులలో జాప్యం జరగకుండా విచారణ జరిపించి తమకు న్యాయం చేకూర్చాలని కోరుతూ కేసుల వివరాలను ఎస్పీకి తెలియజేసారు. ఒక భాధితురాలు తనను,తన పిల్లలను గత మూడు సంవత్సరాలుగా తన భర్త పట్టించుకోవడం లేదని,తమకు న్యాయం చేయాలని కోరారు.మరో ఇద్దరు భాధితులు ఇటీవల తమ ఇండ్లలో జరిగిన దొంగతనం కేసుల విషయమై దొంగలను పట్టుకుని పోగొట్టుకున్న తమ సొత్తును తమకు అందేవిధంగా చేసి తమకు న్యాయం చేకూర్చాలని కోరారు.ఈ ఏడుగురు బాధితులు విషయంలో వెంటనే విచారణ చేపట్టి భాధితులకు న్యాయం చేకూర్చాలని సంభంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు.

# అఖిలభారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా చినుకాని మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులుగా ఎర్రసాని సతీష్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా మార్గం నరసింహ ఏకగ్రీవ ఎన్నిక



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) ఆగస్టు 12:**అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల నూతన కమిటీని రాష్ట్ర నాయకులు అయోధ్య యాదవ్, చిలుకల శ్రీనివాస్ యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం చౌటుప్పల్ పట్టణంలోని మల్లికార్జున దేవస్థానంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చినుకాని మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులుగా ఎర్రసాని సతీష్ యాదవ్, గజ్జి పాండు యాదవ్, ఈడ్దుల మస్తాన్ యాదవ్, గుండెబోయిన సత్యనారాయణ యాదవ్, దేశ బోయిన యాదయ్య యాదవ్, గుండెబోయిన ఇస్తారి యాదవ్ ను ఎన్నుకోగా ప్రధాన కార్యదర్శులుగా మార్గం నరసింహ యాదవ్, గంగనబోయిన వెంకటేశ్ యాదవ్ ను ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా ఎర్రగోని శ్రీనివాస్ యాదవ్, దంటిక శంకర్ యాదవ్, రేక పాపయ్య యాదవ్, మెండే మల్లేష్ యాదవ్, పాక రమేష్ యాదవ్, ఎర్రగోని బాలమల్లు యాదవ్, ను ఎన్నుకోగా కోశాధికారిగా బక్కతట్ల యాదగిరి యాదవ్ ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా బోయిని యాదయ్య యాదవ్, తోటకూర శ్రీశైలం యాదవ్,మాముడాల మల్లేష్ యాదవ్, నల్ల బాలరాజు యాదవ్, భూతం అంజయ్య యాదవ్, గుడ్డేటి నరసింహ యాదవ్, నూనె వెంకటేష్ యాదవ్, గోపన బోయిన అనిల్ యాదవ్, సిరగోని రాజ్ కుమార్ యాదవ్, ఆవుల శంకర్ యాదవ్, పాక వెంకటేష్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల కమిటీలో స్థానం కల్పించినందుకు యాదవ సంఘం రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండలంలో యాదవ సంఘాన్ని బలోపేతం చేస్తామని, యాదవుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు.

# అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన సీడీపీఓ, ఏసీడీపీఓ





**తల్లాడ ఆగష్టు 12 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ లో సీడీపీఓ, ఏసీడీపీఓ సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి హాజరైనారు. పర్యటన లో భాగంగా అన్నారుగూడెం లో పలు అంగన్వాడీ కేంద్రాలను కల్లూరు ప్రాజెక్టు అధికారిని,సీడీపీఓ , నిర్మల జ్యోతి,ఏసీడీపీఓ మోహబూబు అలీ,సెక్టార్ సూపర్వైజర్ పద్మ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి రికార్డు లు తనిఖీ చేసారు.రికార్డు లు చాలా బాగున్నాయి,అంగన్వాడీ ఉపాధ్యాయులు ప్రీస్కూల్ కార్నర్స్, చాలా బాగా ఏర్పాటు చేసుకున్నారని , న్యూట్రీ గార్డెన్స్ కూడా బాగున్నాయి రికార్డ్స్ కూడా బాగున్నాయి అంగన్వాడీ టీచర్ లను, ఆయాలను ఈ సందర్బంగా ప్రశంసించారు.

# పోరాట ఫలితమే ఇళ్ల స్థలాలు



**12-08-2024, సీకే న్యూస్, నల్గొండ :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పోరాట ఫలితమే జాలుతండ గుడిసెవాసులకు 2006 లో పట్టాలు ఇచ్చారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు.
దేవరకొండ మండలం కట్ట కొమ్ము తండ గ్రామపంచాయతీ పరిధిలోని జాల్ తండా గుడిసె నివాసుల సమావేశంలో కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి బతుకుతెరువు కొరకు 2000 సంవత్సరంలో కులవృత్తి రాయి కొట్టుకొని జీవనం గడుపుతున్న వారు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాల ఫలితంగా 123 సర్వే నెంబర్లు అప్పటి ప్రభుత్వం వైయస్ రాజశేఖర్ ముఖ్యమంత్రి గారు 40 మందికి పట్టాలిచ్చి కొంతమందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని వారు తెలిపారు, మిగతా 40 మందికి గుడిసెలు వేసుకొని నివసముంటున్న వారికి పెండింగ్ లో ఉన్నాయని వారికి వెంటనే గుడిసెవాసులకు 58 59 జీవో ప్రకారం ఇంటి స్థలం పట్టాలు ఇవ్వాలని నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోగుల శీను సంపంగి గోపి సంపంగి నరసింహ పాలపు శివ నాగరాజు రేణుక తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం పోటిల్లో షాద్ నగర్ చెస్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ

- ఆల్ బి స్టేడియంలో జరిగిన 47వ జరిగిన చెస్ టోర్నమెంట్లో తెలంగాణ స్టేట్ ర్యాంకింగ్





**సి కే న్యూస్ :ఆగస్టు 12:** హైదరాబాద్ లో ఆల్ బి స్టేడియంలో జరిగిన 47వ తెలంగాణ స్టేట్ ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ లో షాద్ నగర్ పట్టణానికి చెందిన షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వారణాసి జగన్ అధ్యర్యంలో పాలొగొన్నా విద్యార్థులు అండర్ 07,09,11,13 విభాగలో భాను తేజ్, శ్రీ హర్షిత్,అరుష్,నిఖిల్ వీర వెంకటేష్, సాత్విక్ గౌడ్, వరుణ్ తేజ్, శ్రీ లిఖిత్, శ్రీ రోహన్, రిత్విక్ గౌతమ్, సాయి సుశాంత్, ప్రణీత్, ఉషాశ్విని, దివయ్య శ్రీ, ప్రశస్తి చందరగా క్రీడాకారులు అందరూ అద్భుతమైన ప్రదర్శన కనబర్చి మెరిట్ సర్టిఫికెట్ లు,గోల్డ్ మెడల్స్, ట్రోఫీస్ సాధించారు.ఈ సందర్భంగా కోచ్ జగన్ మాట్లాడుతూ మెదడుకు పదును చేయాలంటే చెస్ ఆడాలని దీనితో జ్ఞాపకశక్తి పెరుగుతుందని పిల్లలు చురుకుగా తయారు అవుతారని తెలిపారు. ఈ సందర్బంగా గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

CK చంద్ర కాంత్ NEWS తెలుగు దినపత్రిక

## అరటిపండు తింటే కలిగే.. 5 అమేజింగ్ హెల్త్ బెనిఫిట్స్

ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలంటుంటారు.. ఆరోగ్యం లేకుంటే ఏదీ ముందుకు సాగదు..అలాంటి ఆరోగ్యం కోసం మనం పొద్దున లేచినప్పటినుంచి పడుకొనే వరకు అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటాం.. అయితే అందరికి ఏ వ్యాయామం చేస్తే ఆరోగ్యానికి తోడ్పడుతుంది.. ఏ ఆహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటాం.. అనే విషయాలపై అవగాహన లేకపోవచ్చు. అలాంటి వారికోసం మనం తీసుకునే ఆహారం.. ప్రయోజనాలపై కొంత అవగాహన కోసం..

అరటిపండు అంటే ఎవరికి ఇష్టం ఉండదు.. పిల్లలు పెద్దలు చాలా ఇష్టంగా తింటుంటారు.. మరీ అరటిపండులో ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.. అరటిపండు తింటే లభించే పోషకాలు ఏమిటో తెలుసుకుందాం..

రోజూవారి ఆహారంలో అరటిపండు చేర్చడం ద్వారా ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. మనం జీవించేందుకు కావాల్సిన విటమిన్లు, మినరల్స్, జీర్ణం అయ్యే ఫైబర్ వంటి పోషకాలను అందిస్తుంది.

అరటిపండులో B6 విటమిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలోకి ఈజీగా శోషణం చెందుతుంది. ఒక అరటిపండు మనకు రోజువారీ అవసరాలకు కావాల్సిన 25 శాతం B6ను అందిస్తుంది.

**B6 విటమిన్**

అరటిపండు నుంచి డైరెక్టుగా C విటమిన్ అందకపోయినప్పటికీ..ఇది మన రోజూవారీ అవసరాలకు కావాల్సిన 10 శాతం C విటమిన్ ఉత్పత్తి చేయడం సాయ పడు తుంది.

**మాంగనీస్..**

ఒక్క అరటిపండు మనకు రోజు కావాల్సిన మాంగనీస్ ఖనిజాలను దాదాపు 13 శాతం అందిస్తుంది. ఇది కోల్లాజెన్ ఉత్పత్తి, ఫ్రీ రాడికల్స్ నుంచి కణాలను రక్షించ డంలో సాయపడుతుంది.

**పొటాషియం**

పొటాషియం.. మీడియం సైజ్ అరటిపండు 320 నుంచి 400 మిల్లీ గ్రాముల పొటాసియం ఖనిజాన్ని కలిగి ఉంటుంది. ఇది మన రోజువారీ అవసరాలకు కావాల్సిన 10 శాతం పొటాషియంను అందిస్తుంది.

**శక్తి ఉత్పాదకం**

ఒక్క అరటిపండు తింటే చాలు.. కొవ్వు లేకుండా సుక్రోజ్, ఫ్రక్టోజ్, గ్లూకోజ్ వంటి మూడు రకాల చక్కెరలను అందిస్తూ.. మనకు సహజ శక్తిని అందిస్తుంది.

అయితే షుగర్ వ్యాధి ఉన్న పేషెంట్స్ .. అరటిపండు తినకూడదని డాక్టర్లు చెబుతుంటా రు.. జాగ్రత్త వహించాల్సి ఉంటుంది.

# స్కూల్ పిల్లలకు లంచ్ లో ఈ పదార్థాలు పెట్టొద్దట..

### ఇన్ స్టంట్ నూడుల్స్ తో అనారోగ్య సమస్యలు

### స్వీట్లు, ఫ్రై చేసిన పదార్థాలను దూరం పెట్టాల్సిందే

### తాజా పండ్లు, కూరగాయలకు లంచ్ బాక్సులో చోటివ్వాలి

### పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సిద్ధం చేయాలంటున్న నిపుణులు



వేసవి సెలవులు ముగిశాయి.. స్కూళ్లు తెరుచుకుని పదిహేను రోజులు కావొస్తున్నా ఇప్పుడిప్పుడే క్లాస్ రూంలు నిండుగా కనిపిస్తున్నాయి. భుజాన బ్యాగు, చేతిలో లంచ్ బాస్కెట్లతో పిల్లలు స్కూళ్లకు వెళుతున్నారు. మరి ఆ లంచ్ బాక్సుల్లో ఏం పెడుతున్నారు.. పిల్లలకు ఇష్టమనో లేక వంటింట్లో హడావుడి వల్లో ఫాస్ట్ ఫుడ్ పెడితే మాత్రం పిల్లలను చేజేతులా అనారోగ్యాల పాలు చేస్తున్నట్లేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నూడుల్స్, స్వీట్లు, ఫ్రై చేసిన పదార్థాలు, రాత్రిపూట మిగిలిన ఆహారం వేడి చేసి పెట్టడం లాంటివి మీ పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని అంటున్నారు. ఇన్ స్టంట్ నూడుల్స్ ను ఇష్టపడని పిల్లలు ఉండరనడంలో అతిశయోక్తి లేదు.. అయితే, మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇన్ స్టంట్ నూడిల్స్ లో చాలావరకు కాలరీస్, ఫైబర్, సోడియం సహా పలు రకాల మైక్రోన్యూట్రియెంట్లు తక్కువ మోతాదులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. పైగా తరచూ నూడుల్స్ తినడం వల్ల గుండె, కిడ్నీలకు సంబంధించిన అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందంటున్నారు. ఇక నూనెలో బాగా ఫ్రై చేసిన ఆహార పదార్థాలు.. ఫ్రెంచ్ ఫ్రైస్, పొటాటో చిప్స్, ఫ్రైడ్ చికెన్ నగ్గెట్స్ వంటివి పొట్టలోని పేగుల పనితీరుపై చెడు ప్రభావం చూపుతాయట. వీటితో పిల్లలు లావయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, వారికి అవసరమైన న్యూట్రిషన్ ఫుడ్ తో లంచ్ బాక్స్ సిద్ధం చేయాలని సూచిస్తున్నారు. పిల్లలు కోరుకునే రుచితో పాటు ఆరోగ్యకరమైన ఆహారం సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలని అంటున్నారు. తాజా కూరగాయలు, పండ్లు, ప్రొటీన్లతో నిండిన శాండ్ విచ్, పాన్ కేకులు, ఇడ్లీలకు లంచ్ బాక్సుల్లో చోటివ్వాలని సలహా ఇస్తున్నారు.

# మీ పిల్లలు ఊరికే కోపగించుకుంటున్నారా.. అయితే బీపీ కావచ్చు.. చెక్ చేయండి

ప్రపంచంలో అధిక రక్తపోటు సమస్య రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇది ఇప్పుడు చిన్నారులకూ వ్యాప్తిస్తుండడం మరింత ఆందోళన కలిగిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 3% నుంచి 6% మంది పిల్లలు కౌమారదశలో అధిక రక్తపోటు వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. మారుతున్న జీవనశైలి దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. అంతే కాకుండా స్థూలకాయం కారణంగా పిల్లలు, యుక్తవయస్కుల్లో చాలా సందర్భాలలో అధిక రక్తపోటు సమస్య కనిపిస్తోంది. 12 నుంచి 16 ఏళ్లలోపు పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అసాధారణ హృదయ స్పందన, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఒత్తిడితో కూడిన వాతావరణం, ఆహారంలో సమతుల్యత లోపించడం కూడా కారణమని, కాబట్టి క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని అంటున్నారు.



**కారణాలు**

జీవనశైలిలో మార్పులు

ఊబకాయం, అధిక శరీర ద్రవ్యరాశి సూచిక లేదా %దీవీ×

ఒత్తిడితో కూడిన వాతావరణం, ఆహారంలో సమతుల్యత లేకపోవడం

పిజ్జా, బర్గర్లు, కూల్ డ్రింక్స్ (శీతల పానీయాలు) అధిక రక్తపోటును కలిగిస్తాయి

మొబైల్ వినియోగం టీనేజర్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది

కొందరిలో ఒత్తిడి వల్ల తాత్కాలికంగా వస్తుంది

కొన్ని అధిక రక్తపోటు అనేది బ్రెయిన్ స్ట్రోక్‌కి కూడా దారి తీస్తుందని వైద్యులు చెబుతున్నారు.

అధిక రక్తపోటును నివారించే మార్గాలు

ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం

మెదడుకు అవసరమైన విశ్రాంతి ఇవ్వడం

అప్రమత్తంగా ఉండటం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం

పిల్లలు యుక్తవయసులో తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండడం

అసాధారణ హృదయ స్పందన రేటు, తలనొప్పి, శ్వాస సమస్యల కోసం వైద్యుడిని సంప్రదించాలి.

సమయానికి తినడం

ఆహారంలో కూరగాయలు చేర్చుకోవడం

ఎక్కువ ఉప్పును నివారించడం

# ఈ ఐదు శరీర భాగాల్లో వాపు కనిపిస్తే దేనికి సంకేతమో తెలుసా...!

### అప్పుడప్పుడు శరీర భాగాల్లో వాపు

### తొడలు, పిక్కలు, మడమలు, చేతివేళ్లు, పొట్ట భాగాల్లో వాపు కనిపిస్తే డేంజర్

### లివర్ సిర్రోసిస్ కు సంకేతాలంటున్న వైద్య నిపుణులు

### ఏమాత్రం అజాగ్రత్తగా ఉండరాదని వెల్లడి

మానవ దేహం అనేక సంక్లిష్ట వ్యవస్థల సమాహారం. ఈ వ్యవస్థలో ఎక్కడ అనారోగ్యం తలెత్తినా, అది ఇతర భాగాలపై ప్రభావం చూపుతుంది. మన శరీర భాగాల్లో అప్పుడప్పుడు వాపు కనిపించడం తెలిసిందే. అయితే, ప్రత్యేకించి మన దేహంలోని 5 భాగాల్లో వాపు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాల్సిందేనని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తొడలు, పిక్కలు, మడమలు, చేతి వేళ్లు, పొట్ట భాగాల్లో వాపు కనిపిస్తే దాన్ని తేలిగ్గా తీసుకోరాదు. ఆ వాపులు కాలేయం తీవ్ర అనారోగ్యం బారిన పడిందనడానికి సంకేతాలుగా భావించాల్సి ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారిలో ఈ వాపులు కనిపిస్తాయి. శరీరంలో అత్యంత కీలక అవయవం కాలేయం. ఇది మానవ దేహంలో 500కి పైగా జీవ క్రియలకు తోడ్పాటు అందిస్తుందంటే నమ్మలేం... కానీ ఇది నిజం. తిన్న ఆహారాన్ని జీర్ణం చేయడం, వ్యాధులతో పోరాటం, రక్తం నుంచి విషపూరిత మలినాలను తొలగించడం వంటి అత్యంత కీలక చర్యలను కాలేయం నిర్వర్తిస్తుంది. అలాంటి కాలేయానికి ఏదైనా హాని జరిగితే దాని ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. సరైన ఆహారపు అలవాట్లు లేనివారిలో, చెడు తిండ్లు తినేవారిలో, శరీరానికి తగినంత వ్యాయామం లేనప్పుడు, అధిక బరువుతో బాధపడేవారిలో కాలేయం చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. ఈ పరిస్థితిని ఫ్యాటీ లివర్ గా పరిగణిస్తారు. ఫ్యాటీ లివర్ కారణంగా... కాలేయం పనితీరు మందగించి శరీర జీవక్రియలు అస్తవ్యస్తం అవుతాయి. సిర్రోసిస్ అనేది ఫ్యాటీ లివర్ లో చివరి దశ. ఇది ప్రాణాంతకమైనది. కాలేయం సిరోసిస్ దశకు చేరుకున్నప్పుడు శరీరంలో ఐదు భాగాల్లో వాపు కనిపిస్తుంది. కాలేయం సరిగా పనిచేయనప్పుడు, పరిమాణంలో మరింత పెరిగినప్పుడు నరాలపై ఒత్తిడి పడుతుంది. కాలేయంలో రక్త సరఫరాకు అవాంతరాలు ఏర్పడతాయి. దాంతో కిడ్నీలకు రక్త సరఫరా తగ్గడం, కిడ్నీలు రక్తంలో పేరుకుపోయిన అధికమోతాదులో ఉన్న లవణాలను తొలగించలేకపోవడం జరుగుతుంది. ఈ కారణంగానే తొడలు, పిక్కలు, మడమలు, పొట్ట, చేతి వేళ్లలో వాపు ఏర్పడుతుంది. చాలామంది పొట్ట ఉబ్బినప్పుడు గ్యాస్ సమస్య అనుకుంటారు. సుదీర్ఘకాలం పాటు పొట్ట ఉబ్బుగా ఉంటే లివర్ సిరోసిస్ కోణంలోనూ దీన్ని పరిశీలించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లివర్ సిర్రోసిస్ కు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే అది క్యాన్సర్ గానూ, లివర్ ఫెయిల్యూర్ గానూ పరిణమించి ప్రాణాలు పోయేందుకు దారితీస్తుంది. అందుకే, ఈ ఐదు శరీర అవయవాల్లో వాపు కనిపిస్తే వెంటనే వైద్యుడ్ని సంప్రదించి, తగిన పరీక్షలు చేయించుకోవాలి.

## నలుపు రంగులో ఈషా రెబ్బా ఆకర్షణీయ మైన క్లిక్‌లు



# ఫాంటసీ వెబ్ సిరీస్‌లో.. సమంత



వరుస ప్రాజెక్ట్స్‌తో తిరిగి ఫుల్ బిజీ అవబోతోంది సమంత. అనారోగ్య కారణాలతో కెరీర్‌లో చిన్న గ్యాప్ తీసుకుని, షూటింగ్స్‌కు దూరంగా ఉంటున్న ఆమె.. వచ్చే నెల నుంచి సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నట్టు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పింది. అయితే అది ఏ ప్రాజెక్ట్ అనేది మాత్రం ఆమె రివీల్ చేయలేదు. ఇదిలా ఉంటే.. తాజాగా ఆమె ఓ వెబ్ సిరీస్‌కు ఓకే చెప్పినట్టు సమాచారం. తుంబాడ్' అనే హారర్ థ్రిల్లర్‌తో మెప్పించిన రాహి అనిల్ బార్వే దీనికి దర్శకుడు. సమంత నటించిన ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ వెబ్ సిరీస్‌లు తీసిన రాజ్ అండ్ డీకే దీనికి షో రన్నర్స్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సిరీస్‌కు 'రక్త బ్రహ్మాండ్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్టు తెలుస్తోంది. పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఫాంటసీ డ్రామా ఇది. ప్రేమ, త్యాగం, మోసం, ద్రోహం, దోపిడీ లాంటి డిఫరెంట్ ఎలిమెంట్స్ ఇందులో ఉండనున్నాయట.

సమంతతో పాటు ఆదిత్య రాయ్ కపూర్, వామికా గబ్బీ నటించనున్నారు. నిజానికి మొదట దీన్ని సినిమాగా తీయాలనుకున్నారు. కానీ పెద్ద కథ కావడంతో ఒకే భాగంలో పూర్తి కథ చెప్పలేమని వెబ్ సిరీస్‌గా మార్చారని టాక్. నెట్ ఫ్లిక్స్ కోసం హై టెక్నికల్ వ్యాల్యూస్, వీఎఫ్ఎక్స్ వర్క్‌తో దీన్ని ప్లాన్ చేస్తున్నారు. ఇక సమంత నటించిన 'సిటాడెల్' వెబ్ సిరీస్ త్వరలో స్ట్రీమింగ్ కానుంది.

## మర్నా యొక్క ఆకర్షణీయ మైన పోజులు



# ట్యాగ్ కాదు.. బాధ్యత : త్రిప్తి డిమ్రి

%యానిమల్ సినిమాతో ఓవర్ నైట్ క్రేజీ హీరోయిన్‌గా మారిన త్రిప్తి డిమ్రి.. 'బ్యాడ్ న్యూజ్' సినిమాతో గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇందులో విక్కీ కౌశల్‌తో త్రిప్తి చేసిన రొమాంటిక్ సాంగ్ కారణంగా.. ఓపెనింగ్స్ బాగున్నప్పటికీ, సినిమాకు మాత్రం మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చింది. ఇక 'యానిమల్'తో నేషనల్ క్రష్‌గా గుర్తింపు తెచ్చుకున్న త్రిప్తి.. అలా పిలవడం గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్పందించింది. ఆ ట్యాగ్ విషయంలో తాను ఎంతో సంతోషంగా ఉన్నానని చెప్పింది. అయితే దాన్నొక ట్యాగ్‌గా మాత్రమే కాకుండా.. అభిమానుల ప్రేమగా చూస్తున్నానని, అది ఓ నటిగా తనపై మరింత బాధ్యతను పెంచిందని చెప్పిందామె.

ఇక కెరీర్ ప్రారంభించి ఏడేళ్లు పూర్తవడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేసింది. గొప్ప నటీనటులు, దర్శకులతో పనిచేసే అవకాశం వస్తుందని అప్పట్లో తాను ఊహించలేదని చెప్పింది. "ఫస్ట్ మూవీ తర్వాత అదృష్టం ఉంటే రెండో సినిమా ఛాన్స్ రావొచ్చు అనుకున్నానే తప్ప యాక్టింగ్‌ను సీరియస్‌గా తీసుకోలేదు. అలాంటి టైమ్‌లో 'లైలా మజ్ను' ఆడిషన్‌లో పాల్గొన్నా. ఆ తర్వాతే యాక్టింగ్‌పై ఫోకస్ పెట్టా. నటనలో శిక్షణ తీసుకున్నా. దాంతో ప్రేక్షకులు కూడా నా నటనతో కనెక్ట్ అవుతున్నారు" అని త్రిప్తి డిమ్రి చెప్పింది.

